క్లుప్తంగా

ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): తెయూ క్యాంపస్‌లోనే ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట వారు ధర్నా నిర్వహించారు. పీడీఎస్‌యూ నాయకులు శివ సాయి, రవీందర్, ఆకాష్ లు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ లేదని, పేద, గ్రామీణ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అక్షయ్, రామకృష్ణ, హన్మాండ్లు, రాజు ఉన్నారు.

చేపల మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ పక్కన గల ఖాళీ స్థలంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయడానికి బుధవారం జిల్లా ఫిషరీస్ ఏడీ రాజనర్సయ్య స్థలాన్ని పరిశీలించారు. చేపల మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.50లక్షలు నిధులు మంజూరు చేసిందని ఏడీ తెలిపారు. సెప్టెంబర్ 6న రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్, రూరల్‌ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవిత చేపల మార్కెట్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ బాల గంగాధర్, డీసీసీబీ డైరక్టర్ ఆనంద్, ఏఈ పీఆర్ శ్రీధర్, కార్యదర్శి నిట్టు కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడిస్తాం

నిజామాబాద్ రూరల్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని మజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఖానాపూర్, కాలూరు, గుండారం, మల్కాపూర్ (ఎ) గ్రామాల్లో బుధవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. నగేష్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, డీసీసీ జనరల్ సెక్రటరీ పోశెట్టి, నర్సయ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిజామాబాద్ డీఎల్‌పీఓ నాగరాజు సూచించారు. మండలంలోని సిర్‌పూర్ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పల్లె ప్రకృతి వనం, డ్రెయినేజీలు, సిర్‌పూర్ కోటతోపాటు గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. సిర్‌పూర్ కోట అభివృద్ధికి నుడా నుంచి రూ.50లక్షలు మంజూరయ్యాయని, త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. సర్పంచ్ సామ ముత్యంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేకి



సుభాష్‌నగర్: సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని, ఆయన దళిత వ్యతిరేకి అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ విమర్శించారు. ఈమేరకు నగరంలోని నిఖిల్‌సాయి చౌరస్తాలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుడిని సీఎం చేస్తానని సీఎం చెప్పారని, మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. నాయకులు, కార్పొరేటర్లు దొంతుల రవి, రాజశేఖర్‌రెడ్డి, సందీప్, శ్రీనివాస్, ఖైజర్ చావూస్, గిరిబాబు, రోషన్, ఇప్పకాయల కిషోర్, చైతన్య కులకర్ణి, సాయి ప్రవీణ్, సుక్క మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

- ప్రతి డివిజన్‌కు రూ. 1కోటి నిధులు
- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలో ప్రతి డివిజన్‌కు రూ. 1కోటి చొప్పున నిధులు ఇచ్చామని, అభివృద్ధి పనులు శరవేగంగా సాగడంతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని 36వ డివిజన్‌లో రూ. 1కోటి నిధులతో నిర్మిస్తున్న రోడ్లు, డ్రెయినేజీ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాన్ని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామన్నారు.ప్రజలందరు సహకారం అందించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్లు శంకర్, కంపల్లి ఉమ రాణి ముత్యాలు, మాజీ కార్పొరేటర్ ధాత్రిక రేవతి, బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహ, జగన్, మురళి, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో సుమారు 190మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పంపిణీ చేశారు. అనంతరం నగరంలోని 56, 58 డివిజన్‌లకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే బిగాలకు, మేయర్ నీతూకిరణ్‌కు స్థానిక కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు సన్మానం చేశారు. కార్పొరేటర్లు బబూల్ఖాన్, అబ్దుల్ కుద్దుస్, అంబాదాస్, నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి.. బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు

డిచ్‌పల్లి/ధర్పల్లి: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధ్యేయమని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఆయన రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి, ఇందల్వాయి, మోపాల్ మండలాలకు చెందిన వివిధ కులసంఘాల సభ్యులకు రూ.25లక్షల విలువ గల ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 47 కోట్ల విలువైన ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్ నిధులతో కమ్యూనిటీ హాల్స్ నిర్మించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రూ.25 కోట్ల రూపాయలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మించామన్నారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ చైర్మన్‌కు కృతజ్ఞతలు..

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం బీడీ టేకేదార్లకు రూ.2,016 పింఛన్ మంజూరు చేయడంతో మండల బీడీ టేకేదారులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను సత్కరించేందుకు ముందుకు రాగా వెంటనే ఆయన బీడీ టేకేదార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుంపాల నారాయణను వాటితో సత్కరించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ రెడ్డి, గజవాడ జైపాల్, అంబర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

డిచ్‌పల్లి/సిరికొండ: నిజామాబాద్ రూరల్, సిరికొండ మండలాల్లోని పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సర్పంచ్ సర్య, పీఏసీఎస్ డైరెక్టర్ చందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఇందల్వాయి గ్రామంలో సెప్టెంబర్ 11,12,13 తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, ఆహ్వానం అందించారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

ఖలీల్‌వాడి: ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏఎన్‌ఎంలు తమ నిరసనకు మద్దతు తెలపాలని ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. ఏఎన్‌ఎంలు గత నెల రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.వెంటనే పభ్రుత్వం స్పందించి ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డీఎంహెచ్‌వోకు రాఖీ కట్టి..

నిజామాబాద్‌నాగారం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఎన్‌ఎంలు బుధవారం డీఎంహెచ్‌వోకు రాఖీ కట్టి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య, భాగ్యమ్మ, సంధ్యారాణి, మంజుల, కళావతి, శోభ, జ్యోతి, భాగ్యలక్ష్మి, సుజాత, విట్టా బాయ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గొర్రెల పంపిణీ

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందించిన గొర్రెలను లబ్ధిదారులకు మండల పశు వైద్యాధికారి బాబురావు బుధవారం పంపిణీ చేశారు. గొర్రెలకు పీపీఆర్ టీకాలు వేశారు. సిబ్బంది శ్రీనివాస్, సతీష్, గొల్ల కుర్మలు పాల్గొన్నారు.

ధర్పల్లిలో వైద్య శిబిరం

ధర్పల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం భవన నిర్మాణ, ఇతర రంగాలలోపని చేసే కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ సంజీవ్ తెలిపారు.

నల్లవెల్లి సొసైటీ పరిశీలన

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామ సొసైటీని బుధవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి వాజీద్ హుస్సేన్, రూరల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రదీప్ కుమార్ పరిశీలించారు. యూరియా నిల్వలను సొసైటీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డికి బుధవారం జిల్లా పరిషత్ హాల్‌లో జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు సన్మానం చేశారు. అలాగే ఒలింపిక్ సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్యను, రాష్ట్ర వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడున మయావార్ రాజేశ్వర్‌ను సైతం సత్కరించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావం సభ పోస్టర్లను బుధవారం నగరంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం సభ్యులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కస్తూరి గంగరాజు, ధర్మానంద్, శ్రీరాంమురళి తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి సీఈఐఆర్ ద్వారా దరఖాస్తు చేసుకోవడంతో బాధితుడికి సెల్‌ఫోన్ అందజేస్తున్నట్లు రైల్వే ఎస్సై తావ్రూజీ తెలిపారు. రైల్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి

నిజామాబాద్‌అర్బన్: సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శంతన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపడుతున్నామని ఆయన తెలిపారు.

పీడీఎస్‌యూ నాయకుల ధర్నా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శ్రీచైతన్య పాఠశాల ఎదుట పీడీఎస్‌యూ నాయకులు బుధవారం ధర్నా చేపట్టారు. హుజురాబాద్‌లో అనుమతి లేకుండా నడుపుతున్న శ్రీచైతన్య పాఠశాల యజమాన్యాన్ని పీడీఎస్‌యు నాయకులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పట్టించారని వెంటనే కేసులను వెనక్కి తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్ కింద పని చేస్తున్న సీఆర్పీలు, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్లు, ఐఈఆర్‌పీ కోఆర్డినేటర్లు, మెసెంజ ర్, కస్తూర్బా ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. పాత కలెక్టరేట్ ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులతో బుధవారం ఆయన మాట్లాడారు. పీఆర్టీయూ నాయకులు తదితరులు ఉన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

సుభాష్‌నగర్: నగరంలోని ధోబీగల్లిలో పరమపదించిన గోమాతకు విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి దాత్రిక రమేష్ ఆధ్వర్యంలో నాగారంలోని గోశాల వద్ద బుధవారం శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. బీజేపీ నాయకులు టింకుల్ నరేష్‌గౌడ్, గో సేవకులు సాకేత్, హరీష్, సా యి, రమేష్ చారి, సాయికుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ 50 ఏళ్ల సంబురాలు

నిజామాబాద్‌నాగారం: హెచ్‌పీ గ్యాస్ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం అనంత్, శేఖర్ హెచ్‌పీ గ్యాస్ కంపెనీల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. అత్యధిక రోజులుగా గ్యాస్ వాడుతున్న వినియోగదారులను సన్మానించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాటుంగ భూమన్న బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. నిజామాబాద్‌లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆయనకు బీఆర్‌ఎస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: తన భార్యను మానసిక, శారీరకంగా వేధించిన ధర్పల్లి ఎంపీడీవో నటరాజ్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని సల్పబండ తండాకు చెందిన బానావత్ శ్రీరాములు డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళిత నాయకులు బంగారుసాయిలు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా హయగ్రీవ జయంతి

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఛత్రం గుడిలో బుధవారం హయగ్రీవ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు హయగ్రీవచార్య హయగ్రీవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు బాసర సరస్వతి అమ్మవారిని ఎలా కొలుస్తారో హయగ్రీవ స్వామిను అలాగే కొలుస్తారు. ఈ సందర్భంగా ఛత్రం గుడిలో కొంత మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

వైభవంగా శ్రీవారికి పల్లకీసేవ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో బుధవారం విష్ణునామ సంకీర్తన, స్వామివారి విశేష పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం నిజ శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా గర్భిణులకు దివ్యౌషధం పంపిణీ చేశారు. అర్చక స్వాములు సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య క్రతువు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, రమేష్, ప్రసాద్, సాయిలు పాల్గొన్నారు.

రైల్వేగేట్ వద్ద ఆందోళన

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని లలితా మహల్ టాకీస్ వద్దగల రైల్వేగేట్ అధిక సమయం మూసి ఉంచడంతో స్థానికులు రైల్వేగేట్ వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వే పరిరక్షణ సమితి అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. తరచూ రైల్వే గేట్ మూసి ఉంచడంతో స్థానిక వ్యాపారులు, కూలీలు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.

కమ్మర్‌పల్లి కళాశాలకు భవనాన్ని నిర్మించాలి



ఖలీల్‌వాడి: కమ్మర్‌పల్లికి మంజూరైన జూనియర్ కళాశాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం సరికాదని, నూతన భవనం నిర్మించాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి సంఘాల పోరాట ఫలితమే కమ్మర్‌పల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరయిందన్నారు. ఎలక్షన్ స్టంట్‌లో భాగంగానే మంత్రి ప్రశాంత్‌రెడ్డి కమ్మర్‌పల్లికి కాలేజీ ఏర్పాటుచేశారన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలు పూర్తయి, విద్యార్థులు వివిధ కాలేజీలో చేరిన తర్వాత కాలేజీ మంజూరు చేయడంతో లాభం లేదన్నారు. మంత్రి స్పందించి కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని లేనిపక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు అష్రఫ్, నిఖిల్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శివ, జయంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో రక్షాబంధన్ వేడుకలు





సిరికొండ కిడ్స్ పార్క్ స్కూల్‌లో రాఖీలు కడుతున్న చిన్నారులు.. మోపాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..



ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాకు రాఖీ కడుతున్న చిన్నారి

సిరికొండ/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రయివేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో బుధవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టించుకొని, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు. అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెల్లు ఒకరినొకరు రక్షగా ఉండేందుకు రక్షాబంధన్ నిర్వహిస్తారన్నారు. అలాగే బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రబంధకులు బ్రహ్మకుమారీలు నగరంలోని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారీలు సునీత బెహెన్‌జీ, వనజా బహెన్‌జీ లావణ్య, శారద తదితరులు పాల్గొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలసదన్ పిల్లలు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి, అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాలకు రాఖీలు కట్టారు.





మేయర్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి.. అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి రాఖీ కడుతున్న చిన్నారులు

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కాల్చిపడేస్తా అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మజి నరేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీనాయకులతో కలిసి బుధవారం ఆయన రూరల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకలు మాట్లాడుతూ.. వెంటనే మర్రి జనార్ధన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, కాంగ్రెస్ నాయకులకు క్షమాపణలు చెప్పాలన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

ధర్పల్లి: పోడు భూముల పట్టాలని అందించాలని మండలంలోని బెల్యాతండా గిరిజనలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి వికాస్ మీనాను నగరంలోని తన కార్యాలయంలో కలిశారు. పోడు పట్టాల కోసం 108మంది దరఖాస్తు చేసుకోగా, ఇద్దరికీ మాత్రమే పట్టాలు వచ్చినట్లు గిరిజనులు పేర్కొన్నారు. మళ్లీ రీసర్వే చేపట్టి పోడు పట్టాలను పంపిణీ చేస్తామని డీఎఫ్ఓ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాజేష్ తెలిపారు. ఉప సర్పంచ్ శివారం, తండావాసులు పాల్గొన్నారు.



ఆలయంలో పూర్తయిన వేలం

నిజామాబాద్ రూరల్: మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయంలో సామగ్రి సరఫరాకు నిర్వహించిన వేలం పూర్తయినట్లు ఆలయ ఈవో శ్రీరాంరవీందర్ గుప్త బుధవారం పేర్కొన్నారు. ఆలయంలో కిలో లడ్డు తయారు చేయుటకు రూ.70, కిలో పులిహోరా తయారు చేయుటకు రూ.40 మంచిప్ప గ్రామానికి చెందిన జమునకు ఇవ్వడమైందన్నారు. గురువారం ఆలయంలో వంట చేయుటకు ఎం.నారాగౌడ్‌కు రూ.3000, ఆదేరోజు కూరగాయలు సరఫరా చేయడానికి రూ.1800 ఎం.మురళికి, అన్నదానానికి కావాల్సిన వస్తువులకు రూ.4170 నాగ్‌బా ట్రేడర్స్‌కు, నైట్‌వాచ్‌మన్, సెక్యూరిటీ గార్డుకు రూ.15,500 శెర్పు సెక్యురిటీ సర్వీస్‌కు, టెంట్ సామగ్రి సరఫరాకు భీంరావుకు రూ.7,700కు ఇచ్చామన్నారు. సామగ్రి సరఫరా సంవత్సరం పాటు ఉంటుందన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు) 10.20, 10.30(రాత్రి)
	గాండీవధారి అర్జున(తెలుగు)-1.30,7.30
	బాయ్స్ హాస్టల్(తెలుగు)-4.30
స్క్రీన్-2	బాయ్స్ హాస్టల్(తెలుగు)-10.15
	జైలర్(తెలుగు)-1.05,4.25,7.35
	గాదర్-2(హిందీ)- 10.45
స్క్రీన్-3	బెదురులంక(తెలుగు)-10.40,4.30
	బాయ్స్ హాస్టల్(తెలుగు)-1.40,7.20,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కోక్(తెలుగు)- 12.10
	గాండీవధారి అర్జున(తెలుగు)-3.40,10.10
	జైలర్(తెలుగు)-6.45
స్క్రీన్-2	జైలర్(తెలుగు)- 12.00 10.00
	గాదర్-2(హిందీ)-3.25
	డ్రీమ్‌గర్ల్(హిందీ)-7.00
స్క్రీన్-3	గాండీవధారి అర్జున(తెలుగు)-9.50
	డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.50
	కోక్(తెలుగు)-3.50, 10.20
స్క్రీన్-4	డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.00,10.30
	బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.25
	అఖల(హిందీ)-4.30
	బెదురులంక-2012(తెలుగు)- 7.20
	బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20
దేవి	గాండీవధారి అర్జున(తెలుగు)
నటరాజ్	బెదురులంక(తెలుగు)
లలితామహల్	కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	20	40	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	35	55	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	35	50	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్